**Bible Stories for Children to Read and Color**

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 14-యేసు ప్రజలకు బోధించుట

## (Jesus Preaches To A Crowd)



సమర్పించినవారు

## (Jesus Preaches To A Crowd)



# <u>*14-యేసు ప్రజలకు బోధించుట*</u>

# <u>(Jesus Preaches To A Crowd)</u>

*మత్తయి 5:1-11*

మనలను రక్షించుటకును, ప్రకటించుటకును మరియు బోధించుటకు యేసు ఈ లోకమునకు వచ్చెను. యేసు తనను తానే "వాక్యము" అని పిలచుకొనినాడు. మనము చేసిన కార్యములను ఇతరులకు వివరించుటకు మనము మాటలద్వారాను వాక్యముల ద్వారాను తెలియపరుస్తాము. దేవుని పుస్తకము (పరిశుద్ధ గ్రంథము) యొక్క ముఖ్య సందేశము ఏమనిన, పాపమునుండి మనలను రక్షించుటకు వచ్చిన రక్షకుడు యేసు అనునది. ఆయన శిలువలో మరణించినాడు. చనిపోయినవారిలోనుండి తిరిగి లేచినాడు. తిరిగి పరలోకమును వెళ్ళినాడు. ఏదోఒకనాడు ఆయన తిరిగి ఈ లోకమునకు వచ్చి తన ప్రజలందరిని పరలోకమునకు తీసుకొని వెళ్ళును. ఆయన సమస్త ప్రజలను పిలచుచున్నాడు. ఆయన వాక్యమును విశ్వసించిన ప్రతివారిని ఆయన ఆశీర్వదించుచున్నాడు. యేసు మనలను ఆశీర్వదించాలని కోరుచున్నాడు. దేవుని ద్వారా ఆశీర్వదించబడుట అనగా మన జీవితములో ఆయన నవ్వులను కురిపించుట. ఒకసారి యేసు చిన్నబిడ్డలను తన ఒడిలోనికి తీసుకొని వారి తలల మీద తన చేతులను ఉంచి ఆశీర్వదించినాడు. యేసు మనలను తన వాక్యము ద్వారా ఆశీర్వదించును.

ప్రార్థన

ప్రభువా, నాపెదవులను నీవు తీసుకొని వాటి ద్వారా మాట్లాడు. నా మనస్సును తీసికొని దాని ద్వారా ఆలోచించుట నాకు నేర్పుము. నా హృదయమును తీసికొని నీవు స్వాధీనపరచుకొనుము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 8:47

" దేవుని సంబంధియైనవాడు దేవుని మాటలు వినును."

# హంస



ప్రపంచములోని అత్యంత అందమైన పక్షులలో హంస ఒకటి. అది నీళ్ళలో ఈదునప్పుడు ఒక రాజు లేదా రాణి మాదిరిగా కనిపించును. ఈ హంస యొక్క అరుపు చాలా దూరము వరకు వినిపించేంత బిగ్గరగాను మరియు స్పష్టముగాను ఉండును.

అలాగే యేసు కూడా లోకమంతటికి వినిపించేంతగా బిగ్గరగాను స్పష్టముగాను వాక్యమును ప్రకటించానాడు.

# మత్తయి 5:1-11

5 యేసు ప్రజా సమూహాల్ని చూసి ఒక కొండ
మీదికి వెళ్ళి కూర్చున్నాడు. ఆ తర్వాత ఆయన
శిష్యులు ఆయన దగ్గరకు వెళ్ళారు. 2యేసు ఈ విధంగా
ఉపదేశించటం మొదలు పెట్టాడు:

3 "ఆధ్యాత్మికంగా దీనులుగా ఉన్న వాళ్ళదే
దేవుని రాజ్యం. కనుక వాళ్ళు ధన్యులు.
4 దుఃఖించే వాళ్ళను దేవుడు ఓదారుస్తాడు
కనుక వాళ్ళు ధన్యులు.
5 నెమ్మది స్వభావం కలవాళ్ళు భూలోకానికి
వారసులౌతారు. కనుక వాళ్ళు ధన్యులు.
6 అన్నిటికన్నా నీతి విషయమై ప్రయాసపడే
వాళ్ళకు ప్రతిఫలం దొరుకుతుంది. గనుక
వాళ్ళు ధన్యులు.
7 దయగల వాళ్ళకు దేవుని దయ దొరుకు
తుంది. కనుక వాళ్ళు ధన్యులు.
8 శుద్ధ హృదయం కలవాళ్ళు దేవుణ్ణి
చూస్తారు. కనుక వాళ్ళు ధన్యులు.
9 శాంతి స్థాపకుల్ని దేవుడు తన కుమారులుగా
పరిగణిస్తాడు. కనుక శాంతి స్థాపకులు
ధన్యులు.
10 నీతి కోసం హింసల్ని అనుభవించిన వాళ్ళదే
దేవుని రాజ్యం కనుక వాళ్ళు ధన్యులు.

11-12 "నా కారణంగా ప్రజలు మిమ్మల్ని అవమా
నిస్తే లేక హింసిస్తే లేక అన్యాయంగా చెడు మాటలు
పలికితే, మీకు పరలోకంలో గొప్ప బహుమతి లభి
స్తుంది. కనుక మీరు ధన్యులు. ఆనందించండి. వాళ్ళు
మిమ్మల్ని హింసించినట్లే మీ కన్నా ముందున్న ప్రవ
క్తల్ని కూడ హింసించారు.

Translated by CLCI Bible College - Nidubrolu